01092024-MAI-06_Layout 1 9/1/2024 1:22 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

ఈ కన్నీళ్ల కష్టానికి ఏదీ జవాబు?

రంగు నవీన్ ఆచారి
8099166666

ఐదున్నర నెలల చెర నుంచి కల్వకుంట్ల కవిత విడుదలయ్యారు. ఆమె విడుదలయ్యే సందర్భంలో జైలు బయట దృశ్యాలు హృదయమున్న ప్రతి ఒక్కరినీ కలచివేశాయి. 165 రోజుల పాటు కుటుంబానికి, బిడ్డలకు దూరంగా గడపడం, అదీ నిరూపణ కాని నేరానికి కారాగార వాసం అనుభవించాల్సి రావడం ఏ తల్లికైనా తీరని గుండెకోతనే. ఈ జైలు కాలంలో ఎన్ని కన్నీటి బొట్లు రాలాయో.. ఎన్ని నిద్రలేని రాత్రులు గడిచాయో ఎవరూ ఊహించలేరు. న్యాయం కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి రావడం, నిరూపితం కాని నిందను భరించాల్సి రావడం శిక్ష కన్నా భయంకరమైనది. సత్వర విచారణ పూర్తిచేసి కోర్టు ముందు నిరూపించాల్సిన దర్యాప్తు సంస్థలు రాజకీయ క్రీడలో భాగం కావడమే ప్రజాస్వామ్యపు అతిపెద్ద విషాదం. ఒకవైపు అక్రమ కేసులు, మరోవైపు వాటి సాగదీత అంతా పథకం ప్రకారమే జరుగుతాయిక్కడ. ఇది మొదలు ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఉండే వీరి పెంపుడు మీడియా ఉన్నవీ, లేనివీ కలిపి వండి వారుస్తుంది. కవిత బెయిల్ సందర్భంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామికవాదులకు బలం చేకూర్చాయి. ఎట్టకేలకు కవిత విడుదలైనా న్యాయం కోసం సుదీర్ఘ నిరీక్షణ వ్యవస్థల్లోని లోపాలను ఎత్తి చూపుతున్నది. ఐదున్నర నెలల నిర్బంధ కాలాన్ని ఏం చేసి వారికి తెచ్చివ్వగలరు? రెండేండ్లుగా ఆ కుటుంబం అనుభవించిన మనోవేదనకు ఏ వ్యవస్థ సమాధానం చెప్పగలదు? ఆ బిడ్డల పసి హృదయాలపై ఏర్పడిన గాయాలకు ఏ రాజకీయం జవాబు చెప్పగలదు?

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ పేరుతో నడిపిన ఈ కేసులో ఈడీ, సీబీఐల తీరు మొదటినుంచీ అనుమానాస్పదమే. అసలు కవిత పేరు ఈ కేసులో కనిపించడానికి నాలుగు నెలల ముందే 2022, ఆగస్టులో ఢిల్లీ బీజేపీ ఎంపీలు ఆమెపై ఆరోపణలు చేశారు. అదేరోజు కొన్ని గంటల వ్యవధిలోనే బీజేపీ కార్యకర్తలు హైదరాబాద్‌లోని కవిత నివాసంపై దాడిచేశారు. ఎవరి కనుసన్నల్లో కేసు రూపుదాల్చిందో ఇక్కడే తెలుస్తున్నది. ఆ తర్వాత 3 నెలలకు ఆమె పేరు మొదట సాక్షిగా, తర్వాత మరో నెలకు నిందితురాలిగా చేర్చారు. ఈ మొత్తం వ్యవహారంలో 493 మంది సాక్షులను, 57 మంది నిందితులను విచారించామని చెప్తున్నాయి ఈడీ, సీబీఐలు. 24 నెలల పాటు విచారణ జరిపి 50 వేల పేజీల డాటా సేకరించినట్టు పేర్కొన్నాయి. కానీ, ఒక్క రూపాయి ఎక్కడా దొరకకపోవడమే ఇందులో ఆశ్చర్యం.

> **ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న మాగుంట రాఘవ, శరత్ చంద్రారెడ్డిలు అప్రూవర్లుగా మారిన వారంలోనే వాళ్లకు బెయిల్ వచ్చేసింది. బెయిల్ పొందిన మరి కొందరు నిందితులు కేసు నమోదైన తర్వాత బీజేపీకి పార్టీ ఫండ్ ఇచ్చినట్టు తదనంతరం బయటపడటం విస్మయం కలిగించింది. ఇంకొందరు నిందితులు ఎన్డీయే అభ్యర్థులుగా బీఫాంలు పొందారు. అప్రూవర్లుగా మారిన వీరినే సాక్షులుగా చూపి కవితను నిందితురాలిగా చేర్చారట. ఇక్కడ అధికార పార్టీ టికెట్లిచ్చి, దర్యాప్తు సంస్థలు బెయిల్‌కు సహకరించి వారితో ఏం చెప్పించాలనుకుంటున్నారు అన్నదే అందరి ప్రశ్న.**

సుప్రీంకోర్టులో కవిత బెయిల్ పిటిషన్ విచారణ సమయంలో ఆసక్తికర వాదనలు జరిగాయి. తాము అడగకముందే కవిత తన ఫోన్లను ధ్వంసం చేసినట్టు ఈడీ, సీబీఐలు ఆరోపించాయని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అడిగిన వెంటనే ఆ ఫోన్లను దర్యాప్తు సంస్థలకు అందజేశామని తెలిపారు. వాటిలో డాటా తారుమారు చేశారని వాదించారు ఈడీ న్యాయవాది. తారుమారు చేయడానికి, డిలీట్ చేయడానికి చాలా తేడా ఉన్నదని ఈ సందర్భంగా పేర్కొన్నది ధర్మాసనం. కవిత ఫోన్లలో డాటా డిలీట్ చేశారని పదే పదే అనడం మినహా అసలు విచారణలో దొరికిన ఆధారాలేమిటి అన్నది ద్విసభ్య ధర్మాసనం ప్రశ్న. ఇందుకు సీబీఐ న్యాయవాది తెల్లమొహం వేశారు. తాము కూడా అనవసర చాట్‌లను డిలీట్ చేస్తామని, తామూ నేరస్థులమేనా.. అని ప్రశ్నించారు న్యాయమూర్తులు. ఇతరులకు ఫోన్లు ఇచ్చినప్పుడు ఫార్మాట్ చేయడం అందరూ చేసేదే కదా అన్నారు గౌరవ న్యాయమూర్తి. తనకూ రెండు ఫోన్లున్నాయని తాను కూడా అవసరం లేని మెసేజ్‌లను డిలీట్ చేసుకుంటానని ఈడీ, సీబీఐ తరపు న్యాయవాది అనడం కొసమెరుపు. మరోవైపు ఉన్నత విద్యావంతురాలైన, ప్రజాప్రతినిధిగా ఉన్న మహిళ కనుక బెయిలుకు అనుమతించే సెక్షన్ 45 (1) వర్తించదని చెప్పిన ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఒకవేళ హైకోర్టు ఉత్తర్వులు గనుక చట్టరూపం దాల్చితే విద్యావంతురాలైన ఏ మహిళకూ ఎప్పటికీ బెయిల్ లభించదని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. సిసోడియా బెయిల్ సందర్భంలో న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ విచారణను గడువులోగా పూర్తి చేసే అవకాశం కనుచూపు మేరలో కనిపించడం లేదని, విచారణ పేరుతో నిందితుడిని కటకటాల వెనుక ఉంచడం ఆర్టికల్-21 ఉల్లంఘన తప్ప మరొకటి కాదన్నారు. ఇక సాక్ష్యాన్ని తారుమారు చేయడం గురించి మాట్లాడితే కేసు ఎక్కువగా డాక్యుమెంటేషన్‌పై ఆధారపడి ఉన్నది. అదంతా ఇప్పటికే స్వాధీనం చేసుకోవటం వల్ల సాక్ష్యాల తారుమారుకు అవకాశం లేదని కోర్టు వ్యాఖ్యానించింది.

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుగా పిలుస్తున్న ఈ ప్రహసనం మొత్తంలో ఈడీ, సీబీఐలు అధికార పెద్దల రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకున్నాయని అర్థమవుతున్నది. ఒకవైపు కేసులు పెట్టడం, నిందితులనే అప్రూవర్లుగా పేర్కొంటూ వారు చెప్పారని మరికొందరిపై కేసులు నమోదు చేయడం జరుగుతూ వస్తున్నది. కేసులు పెట్టడం ఒకెత్తు అయితే, దాని సాగదీత మరొకెత్తు. ఎంతసేపూ బెయిల్ నిరాకరించాలన్న వాదనే కాని రెండేండ్లలో కేసు ట్రయల్స్ ఎందుకు ముందుకు కదలలేదో చెప్పరు. విచారణ ఇప్పట్లో పూర్తయ్యేలా కనబడటం లేదని సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానమే పేర్కొనడం గమనార్హం. లొంగితే బెయిల్.. తిరగబడితే జైలు అన్నదే దర్యాప్తు సంస్థల శైలి ఇక్కడ. గతంలోనూ కవితను ఫోన్లు అడగకముందే వాటిని ధ్వంసం చేశారని ఈడీ, సీబీఐలు కోర్టుకు, మీడియాకు చెప్పాయి. కానీ, తర్వాత వారు అడిగినప్పుడు ఆమె వాటిని అందించారు. దర్యాప్తు సంస్థలు సాక్ష్యాలు సేకరించాలి కానీ, ఇలా అసత్యాలను ప్రచారం చేయడం ఎవరి మెప్పు కోసం? ఈ రెండేండ్ల కాలంలో జరిగిన నష్టానికి, పడిన మనోవేదనకు ఎవరు జవాబుదారి? చిలువలు పలువలుగా అసత్యాలు కల్పించి రాసిన మీడియాకేదీ శిక్ష?

'ఈ దేశంలో సీబీఐ రాజకీయం నడుస్తున్నది. నిర్దోషులను జైళ్లలో పెట్టి వేధించే ఈ పద్ధతికి ఇవ్వాళ కాకుంటే రేపైనా దేశ ప్రజలకు మీరు జవాబు చెప్పుకోవాల్సిందే. మా నాయకులను ఇబ్బంది పెడుతున్న తీరు ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు విరుద్ధం. అబద్ధాల బురదజల్లి మా రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేయాలనే కుట్రలు ఆపాలని నేను హెచ్చరిస్తున్నాను. రాష్ట్రాల మీద కుట్రలు చేయడానికి సీబీఐని వాడుతున్న పాలకులు ఆ సమయాన్ని దేశం కోసం వాడితే ప్రజలకు కొంతైనా మేలు జరుగుతుంది. దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడదాం'. ఇవీ పదకొండేండ్ల కిందట కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ఉద్దేశించి అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ చెప్పిన మాటలు. ఇదే సందర్భంలో సీబీఐని కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా ఆయన అభివర్ణించారు. మరిప్పుడు ఆయన చేస్తున్నదేమిటి?

ఈ సంవత్సరం ఇదే నెలలో ఒక ప్రశ్నకు జవాబుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ పార్లమెంటులో తెలిపిన వివరాలతో దేశం నివ్వెరపోయింది. 2014 నుంచి ఇప్పటివరకు పీఎంఎల్ఏ చట్టం కింద 5,297 కేసులు నమోదు చేయగా.. 40 కేసుల్లో మాత్రమే నిందితులపై ఆరోపణలు రుజువై శిక్షపడిందట. మరెందుకు ఇలా ఇబ్బడిముబ్బడిగా కేసులు పెడుతున్నట్టు? వ్యాపారాలు కబలించడానికి, నాయకులను బెదిరించడానికేనా? ఈడీ కేసు నమోదు కాగానే ముంబై ఎయిర్‌పోర్టు జీవీకే నుంచి ఎలా అదానీ వశమైందో దేశం చూసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులపై పెట్టబడిన ఈడీ కేసులు 132. ఇందులో అనేక కేసుల విచారణ నత్తనడకన సాగుతున్నది. మరికొన్ని ఎక్కడికక్కడే ఆగిపోయాయి. మరెందుకీ కేసులు అంటే లొంగదీసుకోవడం కోసం, అది కుదరకపోతే అవినీతి మరక అంటించడం కోసం. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వారి మీడియా సంస్థలు పోటీ పడి విషం చిమ్మడమూ ఈ కుట్రలో భాగమే. సీబీఐ, ఈడీలను పార్టీ అనుబంధ విభాగాల కన్నా ఎక్కువగా వాడుకొని ప్రయోజనాలు పొందుదామనుకోవడం జాతీయపార్టీలకు పరిపాటిగా మారింది. మరోవైపు ఏర్పడిన అనతికాలంలోనే అన్నిరంగాల్లో అగ్రగామిగా దూసుకుపోయిన నవజాత శిశువు తెలంగాణ. అభివృద్ధి, సంక్షేమంలో దీనితో పోటీ పడలేక ఎంచుకున్న ఈ చిల్లర చేష్టలతో రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయని ఎలా అనుకుంటారు? కల్వకుంట్ల కవిత ప్రజా పోరాటాల నుంచి ఎదిగొచ్చిన నాయకురాలు. అరెస్టులు ఆమెకు కొత్త కాదు. కేసులతో నేతలను లొంగదీసుకుందాం అనుకుంటే అదిక్కడ నెరవేరదు. వారు ఇంకో రాష్ట్రం చూసుకోవాల్సిందే. చాకలి ఐలమ్మ వంటి వీరనారుల సాలు ఈ నేలది. ఢిల్లీకి ఎదురు నిలిచిన ప్రతాపరుద్రుడి వారసత్వం ఈ గడ్డది.

> **ప్రజాస్వామ్య భారతంలో పౌరుల ప్రాథమిక హక్కు స్వేచ్ఛ. సుపరిపాలన దిశగా మనం ఏర్పరచుకున్న వ్యవస్థలు వ్యక్తుల స్వేచ్ఛకు భంగం కలిగించడం అంటే కంచె చేను మేసినట్టే. విచారణ జరిపి శిక్షపడేలా చేయడం ప్రభుత్వ విభాగాల బాధ్యత. భారత సర్వోన్నత న్యాయస్థానం చెప్పినట్టు బెయిల్ అన్నదే రూల్. జైలు మినహాయింపు మాత్రమే. ఇక్కడ నేరస్థులకు శిక్ష పడొద్దని ఎవరూ చెప్పరు.**

కానీ, కోర్టులో వాదప్రతివాదాలే మొదలు పెట్టకుండా విచారణ పేరుతో ఏండ్లపాటు జైళ్లలో నిర్బంధించడం ప్రాథమిక హక్కుల స్ఫూర్తికే విరుద్ధం. అదిక్కడ రాజకీయ పెద్దల ఒత్తిడితో జరగడం క్షమించరానిది. ఇదే కేసులోని మరో నిందితుడు మనీశ్ సిసోడియాకు బెయిల్ ఇచ్చే సందర్భంలో న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యస్ఫూర్తిని ఇనుమడింపజేసేవిగా ఉన్నాయి. స్వేచ్ఛకు సంబంధించిన విషయాల్లో ప్రతి రోజూ లెక్కలోకి వస్తుందని గౌరవ న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఎంత ఆలస్యమైనా సత్యం గెలువక మానదు. కాలం కోర్టులో కుట్రదారులు దోషిగా నిలబడకతప్పదు. మీ రాజకీయ కుట్రలతో వేదన అనుభవించిన ఎన్నో కుటుంబాలకు న్యాయం జరగడమే దేశ వ్యవస్థలు చేసుకోవలసిన ప్రాయశ్చిత్తం. ఇది ఈ దేశ రాజ్యాంగమే చేయగలదని మరోసారి నిరూపితమైంది. సత్యమేవ జయతే!

> **కల్వకుంట్ల కవిత ప్రజా పోరాటాల నుంచి ఎదిగొచ్చిన నాయకురాలు. అరెస్టులు ఆమెకు కొత్త కాదు. కేసులతో నేతలను లొంగదీసుకుందాం అనుకుంటే అదిక్కడ నెరవేరదు. వారు ఇంకో రాష్ట్రం చూసుకోవాల్సిందే. చాకలి ఐలమ్మ వంటి వీరనారుల సాలు ఈ నేలది. ఢిల్లీకి ఎదురు నిలిచిన ప్రతాపరుద్రుడి వారసత్వం ఈ గడ్డది.**

వారి డీఎన్ఏలోనే ధ్వంసరచన

శ్రీశ్రీ కుమార్

సమస్యలపై నినదిస్తున్న, నిలదీస్తున్న ప్రజలను, వారి ఆలోచనలను దారి మళ్లించడంలో, తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరు. ఆ రకమైన రాజకీయాలు చేయడంలో ఆ పార్టీ నేతలు సిద్ధహస్తులు.

రుణమాఫీ కాని రైతులు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కారు. వర్షాల వల్ల నష్టపోయినవారిని ఆదుకునే దిక్కులేదు. విషజ్వరాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇలాంటి అనేక సమస్యలు ముప్పిరిగొన్న సమయాన ప్రజల ఆలోచనలను తప్పుదోవ పట్టించడానికే కాంగ్రెస్ సర్కార్ హైడ్రామాకు తెరదీసింది. మూడు నాలుగు దశాబ్దాలుగా ఉంటున్న నిర్మాణాలను ఆక్రమణల పేర విజయవంతంగా కూల్చడానికి కంకణం కట్టుకున్నది. హైడ్రాకున్న అధికారాలను హైకోర్టు ప్రశ్నిస్తూనే ఉన్నా.. ఒక ఎజెండా ప్రకారం, ఒక పథకం ప్రకారం ప్రతిపక్ష నేతలు, పేద ప్రజల నిర్మాణాలను ప్రభుత్వం ధ్వంసం చేస్తూనే ఉన్నది. ఈ క్రమంలో సామాన్యులు వారి ఆస్తిపాస్తులను కోల్పోతున్నా పాలకపక్షం పట్టనట్టు వ్యవహరిస్తున్నది. బ్యాంకు లోన్లతో నగరంలో సొంత గూడు కొనుక్కున్నవారు ఇప్పుడు నిరాశ్రయులవుతుండటం శోచనీయం. అనుమతులిచ్చిన అధికారులు, అమ్మిన బిల్డర్లు హాయిగా ఉండగా.. కష్టపడి కొనుక్కున్న సామాన్యులు, మధ్య తరగతి వారు, ఉద్యోగులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే, ఆక్రమణల కూల్చివేత నిర్ణయం సరైనదే అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందులోనూ పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నది. సొంత పార్టీ నాయకుల ఆక్రమణలను చూసీచూడనట్టుగా వ్యవహరిస్తుండటం మాత్రం అత్యంత ఖండనీయం. అయితే, హైడ్రా కూల్చివేతల్లో సామాన్యుడే సమిధ కావడం విచారకరం.

అసలు కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ధ్వంసరచన ఉన్నది. ముఖ్యమంత్రులు కావడం కోసం మతకల్లోలాలు సృష్టించిన చరిత్ర ఆ పార్టీ నేతలది. రాష్ట్రంలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్టే నటిస్తూ.. అవకాశం వస్తే గద్దెనెక్కాలని గోతికాడి నక్కలా వేచిచూస్తూ ఆ పార్టీ నేతలు అధిష్ఠానంతో రహస్య మంతనాలు జరుపుతుంటారు. సూట్కేసు రాజకీయాలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్. పదవుల కోసం దేనికీ వెరవని లక్షణం ఆ పార్టీ నేతల సొంతం. అవకాశవాద పొత్తులు, మద్దతు ఉపసంహరణ వారికి షరామామూలే. తరతమ భేదం లేకుండా ఎవరి ప్రభుత్వాలనైనా ధ్వంసం చేయగలగడం వారికి వెన్నతో పెట్టిన విద్య. కాంగ్రెస్ పార్టీని, సోనియాగాంధీని తీవ్రంగా వ్యతిరేకించి, విమర్శించిన వ్యక్తి, తెలంగాణ ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తి ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండటం విడ్డూరం. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఎన్నికై ప్రజా సమస్యలను గాలికొదిలేసి.. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రం సాధించిన తెలంగాణ పితను, తెలంగాణ కోసం స్వేదం చిందించిన పార్టీని అడుగడుగునా ఇబ్బందులు పెడుతుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

అయితే ఈ చర్యల వల్ల కాంగ్రెస్‌కు ఒరిగేదేమీ లేదు. ఆ పార్టీయే నవ్వులపాలై, ప్రజాదరణ కోల్పోవడం ఖాయం. రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన టీడీపీని నిలబెట్టే ప్రయత్నం కూడా తెలంగాణ ధ్వంస రచనలో భాగమే కావచ్చు. ఏపీ సీఎం చంద్రబాబు వారానికోసారి హైదరాబాద్‌లో మకాం వేసి, పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేస్తాననడం అందుకు ఊతమిస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణవాదులు, తెలంగాణ సమాజం జాగరూకతతో, అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తూనే, తెలంగాణకు రాబోయే ప్రమాదాన్ని అడ్డుకోవాలి. ఈ తరుణంలో ఈనకాచి నక్కపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉన్నది. ఆ దిశగా అడుగులు పడతాయని ఆశిద్దాం.



వలస పాలనలోని అమెరికాలో రిప్ వాన్ వింకిల్ అనే డచ్ అమెరికన్ న్యూయార్క్ సమీపంలోని క్యాట్స్కిల్ కొండల్లో ఉండగా అతనికి ఓ డచ్ జాతీయుడు తారసపడతాడు. ఆ డచ్ జాతీయుడు ఇచ్చిన మద్యం తాగి నిద్రలోకి జారుకుంటాడు రిప్ వాన్ వింకిల్. అతనికి మెలకువ వచ్చేసరికి 20 ఏండ్లు గడిచిపోతాయి. ఫలితంగా, 1760ల నుంచి జరిగిన అమెరికా విప్లవం, స్వాతంత్ర్య ప్రకటన వంటి చారిత్రక ఘట్టాలు మొద్దు నిద్రలో ఉండిపోయిన వింకిల్‌కు తెలియవు. దీంతో 'అరే, అమెరికా ఇంత మారిపోయిందా?' అని అనుకుంటాడు వింకిల్. అమెరికా రచయిత వాషింగ్టన్ ఇర్వింగ్ 1819లో ప్రచురించిన చిన్న కథ సారాంశం ఇది. ఈ అమెరికన్ కథను గుర్తుకుతెచ్చేలా రాహుల్‌గాంధీ ఈ మధ్య మట్లాడుతున్నారు.

కులగణనతో రాహుల్ కాలహరణం

నాంచారయ్య మెరుగుమాల

మన దేశంలో 1984-2004 మధ్యకాలంలో వచ్చిన సామాజిక న్యాయ విప్లవాన్ని రాహుల్ కూడా రిప్ వాన్ వింకిల్ మాదిరిగా చూడలేకపోయారు. టీనేజ్‌లో ఉండటం, అమెరికా, బ్రిటన్‌లో విద్యాభ్యాసం వల్ల నెహ్రూ-గాంధీ కుటుంబ వారసుడికి భారత నేలపై వీచిన కొత్త గాలులు తగలకుండా పోయాయని సమర్థించుకోవడానికి వీల్లేదు. 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' రాసిన పండిత నెహ్రూ మునిమనవడికి చరిత్రలో కీలక సందర్భాల గురించి చెప్పే కాంగ్రెస్ మేధావులకు కొరత లేదు.

కులగణన.. ఏడాది కాలంగా కాంగ్రెస్ పదే పదే జపిస్తున్న మాట ఇది. కేంద్రంలో పాలక పక్షంగా దాదాపు ఐదున్నర దశాబ్దాల అనుభవం ఉన్న కాంగ్రెస్ పాలనకు తెరపడి పదేండ్లు దాటాయి. ఇప్పుడు కులగణన ఒక్కటే కాంగ్రెస్‌కు రాజమార్గంగా కనిపిస్తున్నది. దేశంలో రాహుల్ ఎక్కడికి వెళ్లినా ఆయన నోటి నుంచి వచ్చేది ఈ మాటే. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనైనా తిరిగి కేంద్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్‌కు కులగణన ఒక్కటే బ్రహ్మాస్త్రంలా కనిపిస్తున్నది. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, సోషలిస్ట్ దిగ్గజం రామ్‌మనోహర్ లోహియా, సంఘ సంస్కర్త పెరియార్ ఈవీ రామస్వామి సిద్ధాంతాలే ఆదర్శంగా నడిచే రాజకీయపక్షాలు 30 ఏండ్ల కిందటే దేశంలో జనాభా లెక్కల సేకరణతో పాటు కులగణన జరపాలనే డిమాండ్‌ను ముందుకుతెచ్చాయి. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కులగణనపై మాట్లాడటానికి ఇష్టపడేది కాదు. 1990 ఆగస్టు 7న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఇతర వెనుకబడిన వర్గాలకు (ఓబీసీ) 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం వీపీ సింగ్ తీసుకున్న నిర్ణయాన్ని నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాజీవ్‌గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఓబీసీ కోటాను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ చివరికి సుప్రీంకోర్టు తీర్పు కారణంగా దాన్ని అమలుచేయక తప్పలేదు.

మండల్ రిజర్వేషన్లను తీవ్రంగా ప్రతిఘటించిన రాజీవ్‌గాంధీ కన్నుమూసి 33 ఏండ్లు దాటిన తర్వాత ఆయన కుమారుడు రాహుల్ ఒక్కసారిగా సామాజిక న్యాయమూర్తిగా కొత్త వేషం ధరించారు. బీఎస్పీ స్థాపకుడు కాన్షీ రామ్ మాదిరిగా కులం ప్రభావంపై ప్రసంగాలు దంచికొడుతున్నారు. కోటాలకు 50 శాతం పరిమితి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా కులగణన తప్పనిసరిగా జరపాలని, లేకుంటే తర్వాత అధికారంలోకి వచ్చే ప్రధాని హయాంలో కులాలవారీ లెక్కలు తీయడాన్ని నరేంద్ర మోదీ చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరిస్తున్నారు. రాజకీయ, పాలనాపరమైన అంశాలపై తమ ప్రకటిత విధానాలను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకునే స్వేచ్ఛ కాంగ్రెస్ సహా అన్ని రాజకీయ పక్షాలకూ ఉన్నది. అయితే, దాదాపు 140 ఏండ్ల తన సుదీర్ఘ చరిత్రలో కాంగ్రెస్ యూటర్న్‌లు అవకాశవాద రాజకీయాలకు ప్రతిబింబాలనే చెప్పుకోవాలి.

కేంద్ర ప్రభుత్వ సెక్రెటేరియట్‌లో ఎంత మంది ఓబీసీలు సెక్రెటరీ స్థాయిలో ఉన్నారు? ఇప్పటివరకు ఎంపికైన మిస్ ఇండియా పోటీల విజేతల జాబితా చూస్తే వారిలో ఒక్కరూ బీసీ, ఎస్సీ లేదా ఎస్టీ లేకపోవడం ఏమిటి? వంటి ప్రశ్నలతో రాహుల్ అప్పుడే పుట్టిన రాజకీయపక్షం నేతలా ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నారు. దేశంలో నైపుణ్యం, ప్రతిభాపాటవాలున్న 90 శాతం ప్రజలు ప్రభుత్వ వ్యవస్థ బయట ఉన్నారని, తాను అధికారంలోకి వచ్చి జరిపించే కులగణన వారందరినీ భారత రాజ్యాంగం పరిధిలోకి తీసుకురావడానికి దోహదం చేస్తుందని ఇటీవల యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన సంవిధాన్ సమ్మాన్ సదస్సులో రాహుల్ పలికిన మాటలు రాజకీయ పండితులను, పాత్రికేయులను చెప్పలేనంత అయోమయానికి గురిచేశాయి. రాహుల్ అన్నట్టు కేవలం పది శాతం ప్రజలే రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తుంటే మరి ఆయన ముత్తాత నెహ్రూ 17 ఏండ్ల పాలనలో ఏం జరిగింది? నాయనమ్మ ఇందిరాగాంధీ 16 ఏండ్ల ఏలుబడిలో పేదలకు అన్యాయమే మిగిలిందా? తండ్రి రాజీవ్‌గాంధీ తన ఐదేండ్ల హయాంలో 21వ శతాబ్దం గురించి కబుర్లతోనే కాలక్షేపం చేశారా? అనే అనుమానాలు ఎవరికైనా వస్తాయి. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాల పాలనలో అసలేం జరిగిందో చారిత్రక దృక్పథం ఉన్న తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వంటి నేతలైనా రాహుల్‌కు ప్రత్యేక పాఠాలు చెప్పడం అత్యవసరం.

> **అంతేగానీ, దేశంలో ఎన్ని ప్రముఖ ఆంగ్ల పత్రికలకు ఓబీసీలు, ఎస్సీలు ఎడిటర్లు అయ్యారు? మిస్ ఇండియాగా బహుజనుల ఆడబిడ్డ ఇంకెప్పుడు ఎంపికవ్వాలి? వంటి ప్రశ్నలతో చరిత్ర తెలియని అమాయకుడిలా రాహుల్ గాంధీ జనాన్ని మాయచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇకనైనా అవి మానుకుంటే మంచిది. ఇంకా, ఇండియాలోని 500 మంది బడా పారిశ్రమికవేత్తల్లో ఒక్కరైనా ఓబీసీ, దళిత, ఆదివాసీ ఉన్నారా? అంటూ పదే పదే ప్రశ్నలు సంధించడం వల్ల ఒరిగే ప్రయోజనం ఏమీ ఉండదనే విషయం రాహుల్ తెలుసుకోవాలి.**

దేశంలో పేదరికాన్ని మరింతగా తగ్గించడానికి, కొత్త ఉద్యోగాలతో పాటు సంపద పెంచడానికి మార్గాలను అమెరికా నగరం చికాగోలో నివసించే 82 ఏండ్ల టెలికం ఇంజినీర్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా వంటి నిపుణులతో మాట్లాడటం వల్ల రాహుల్‌కు, కాంగ్రెస్‌కు కొంతైనా ప్రయోజనం ఉంటుంది. అంతేగానీ, కులగణనే కాంగ్రెస్ పార్టీ విధాన పత్రానికి కీలకాంశంగా ఉంటుందని, కులగణనతో అన్ని కులాల సంఖ్యా వివరాలు వెల్లడవగానే అందరికీ న్యాయం చేయడం అత్యంత సులువవుతుందని రాహుల్ చెప్పడం ఆయన తెచ్చిపెట్టుకున్న మేధోపరమైన గాంభీర్యానికి చిహ్నంగా మిగిలిపోతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్‌లో గట్టి పునాదులున్న ఎస్పీ, ఆర్జేడీ వంటి సామాజిక న్యాయపక్షాల ఆసరా ఆరేడు సీట్లు గెలుచుకోడానికి మాత్రమే ఉపకరిస్తుంది.

జనతా పరివార్ పార్టీల నుంచి

> **జనతా పరివార్ పార్టీల నుంచి గుంజుకున్న, అరువు తెచ్చుకున్న నినాదాలతో హిందీ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఎన్నటికీ పూర్వవైభవం రాదు. కులగణనపై అంత శ్రద్ధ, దాని ప్రయోజనంపై ఎనలేని నమ్మకం రాహుల్‌కు ఉంటే బీహార్ జన్ సురాజ్ నేత ప్రశాంత్ కిశోర్ మొన్న సవాల్ చేసినట్టు.. కాంగ్రెస్ పాలనలోని కర్ణాటక, తెలంగాణలో మొదట కులగణన చేయిస్తే ఆయన మాటలక